క్లుప్తంగా

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



మాట్లాడుతున్న సంకినేని కృష్ణారావు

సూర్యాపేటటౌన్ : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు, సుధాకర్ పీవీసీ డైరెక్టర్ మీలా రవిశంకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏవీఎం పాఠశాలలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి ఉచిత క్రీడా శిక్షణను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, బత్తుల దామోదర్‌రెడ్డి, అచ్యుతరామశర్మ, రమాదేవి, పాపయ్య, గురుచరణ్, గణేష్, నజీర్‌బాష, వెంకట్, ప్రియాంక, సంధ్య, లక్ష్మి, వినయ్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎస్.పద్మ

తుంగతుర్తి : వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్న దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతు సేవా సహకార సంస్థ జిల్లా సహాయ అధికారి ఎస్.పద్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంటా అయిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్‌కుమార్, సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం రాత్రి విలేకరులతో మాట్లాడారు. ఆ పార్టీ విధానాలు నచ్చక తనతోపాటు 300 కుటుంబాల వారు పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించాయని తెలిపారు.

పోలీసుల కవాతు



వర్ధమానుకోటలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పారా మిలిటరీ, పోలీసు బలగాలు

నాగారం : కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గురువారం సమస్యాత్మక గ్రామాలైన వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లిలో కేంద్ర పారామిలిటరీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారామిలిటరీ దళాలు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పెన్‌పహాడ్ : మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. గురువారం లింగాల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ తెలంగాణను అప్పుల పాలు చేసిందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రణపంగ బుచ్చి రాములు, అనీల్, ముత్తయ్య, భిక్షం, వెంకన్న, సుజాత, సైదులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో గత రెండు రోజులు వీచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో పాటు విద్యుత్ తీగలు తెగి పడటంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గురువారం విద్యుత్ సిబ్బంది తొండ గ్రామంలో ముత్యాలమ్మ చెరువులో ఉన్న విద్యుత్ స్తంభాలు ఎక్కి వర్షంలోనే లైన్లను పునరుద్ధరించారు. 33కేవీ 30 ఇన్సులేటర్లను సరిదిద్దారు.

నేడు బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

తిరుమలగిరి : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ శుక్రవారం తిరుమలగిరిలో ప్రచారానికి వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి గురువారం కోరారు. కార్యక్రమంలో కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, బర్ల వెంకన్న, సురేందర్, షకీల్‌పాషా, రవీందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలన కోరుతున్న ప్రజలు

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

అర్వపల్లి : ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా మండల పరిధి లోని తిమ్మాపురంలో బుధవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడచూసినా కాంగ్రెస్‌పై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, ప్రతి ఒక్కరూ కేసీఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాట ఒట్టిదేనని చెప్పారు. క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తిమ్మాపురం స్టేజీ నుంచి గ్రామంలోని బొడ్రాయి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటిద్దు నర్సింహారెడ్డి, జెడ్పీటీసీలు దావుల వీరప్రసాద్‌యాదవ్, జీడి భిక్షం, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణి, మొరిశెట్టి ఉపేందర్, రామలింగయ్య, దశరథరామారావు, చల్లా వేణుధరరెడ్డి, మల్లయ్య, లింగమూర్తి, జీడి సుందర్, రాంబాబు, సోమరాజు, రాయిని మధుసూదన్, జీడి ఉపేందర్, నాగేందర్, నర్సయ్య, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

● మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

భానుపురి : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 4, 5, 18, 20, 21, 38వ వార్డుల్లో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశామని తెలిపారు. ఎన్నికలు ముగిసిన తర్వాత మిగిలిన హామీతోపాటు కేంద్రంలో అధికారంలోకి వస్తే 5 న్యాయ హామీలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, జ్ఞానసుందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి, నాయకులు జాటోతు మకట్ లాల్, కమలా చంద్రునాయక్, పోలగాని కవిత బాలుగౌడ్, గండూరి రాధిక రమేష్, అనంతుల యాదగిరి, చెంచల శ్రీనివాస్, రెబల్ శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, సిరివెళ్ల శభరినాథ్, అబ్దుల్ రహీం, సునీల్ రెడ్డి, గాజుల రాంబాయమ్మ, గడ్డం వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ పాలనతోనే దేశాభివృద్ధి సాధ్యం



పెన్‌పహాడ్‌లో మాట్లాడుతున్న రాజాసింగ్

● ఎమ్మెల్యే రాజాసింగ్

పెన్‌పహాడ్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు రాజాసింగ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుటుంబ పాలన ఎక్కడ ఉంటే అక్కడ అవినీతి జరుగుతుందని అన్నారు. కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణను అప్పులు, మత్తుల తెలంగాణగా మార్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తోందన్నారు. బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, సంకినేని వరుణ్ రావు, మండల అధ్యక్షుడు రాములు, తూముల సాయి, చెన్ను రమణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యనారాయణ, సలిగంటి వీరేంద్ర, రంగినేని విజయ్ కుమార్, శోభ, సంధ్య, రాపర్తి వెంకన్న, శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబు అన్నారు. గురువారం ఆత్మకూరు, నెమ్మికల్, మిద్దనపల్లి, మక్తాకొత్తగూడెం, తుమ్మల పహాడ్ గ్రామాల్లో బీజేపీ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మేడి కృష్ణ, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బొజ్జ వెంకన్న, నాయకులు తాటిపాముల నవీన్, సిరిపంగి నవీన్, చెరుకుపల్లి కిరణ్, జలగం బాబు, నరేష్, శ్రీను, అర్జున్, హుస్సేన్, సైదులు, రాములు, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం ప్రచారం

అర్వపల్లి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఆపార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీలా కిష్టయ్య, బింగి రవి, గురువయ్య, శ్రీను, నల్లగుంట్ల వెంకట్రావు, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పార్లమెంటు ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ సామాజిక బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్ కోరారు. గురువారం తిరుమలగిరిలోని స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఈ నెల 10వ తేదీన జరిగే సమ్మేళన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వై.దీన్‌దయాళ్, సంతోష్‌నాయక్, వెంకన్న, మల్లయ్య, మహేష్, సునీల్ కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు మేలు

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



ఉపాధి హామీ పనులు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం తొండ గ్రామంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెరువు వద్దకు వెళ్లి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, జమ్మిలాల్ మాజీ సర్పంచ్ ఎన్.శాతవాహన రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, సుంకరి జనార్దన్, జైవీర్‌రావు, గోపాల్‌రెడ్డి, వీరశేఖరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం పోలుమల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదిరెడ్డి, పాలబిందెల శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్వర్లు, ఉప్పల లింగయ్య, పాల బిందెల లింగస్వామి, వోలాద్రి ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎర్రబోయిన వెంకన్న, రాంరెడ్డి, మొగల్‌సాబ్ తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతుండడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, రేట్నేని శ్రీనివాస్, పచ్చిపాల వెంకన్న, మార్త కృష్ణమూర్తి, పాక అమృతమల్లు, వల్లపు రమేష్, పశుల అశోక్‌యాదవ్, శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

మాజీ వైస్‌ఎంపీపీ, మాజీ సర్పంచ్‌లు చేరిక

అర్వపల్లి : కుంచమర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మన్నె విజయయాదగిరి, మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, పెసరు మోహన్‌రెడ్డి, ఉస్మాన్, తిరుగుడు వెంకన్న, వరికల్లు రంగయ్య, మన్నె రమేష్, వరికల్లు సత్తయ్య, కందుకూరి సైదులుతోపాటు కొంతమంది గురువారం రాత్రి తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కె.జానిపాష, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తెచ్చేందుకు కృషి

● రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

భానుపురి : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి సూర్యాపేట నియోజకవర్గంలో మెజార్టీ తెచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ వైద్యుడు రామ్మూర్తియాదవ్ పటేల్ రమేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడంతోపాటు రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న రామ్మూర్తియాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషదాయకమన్నారు. డాక్టర్ రామ్మూర్తియాదవ్, గాయత్రి దంపతులతో పాటు కరుణాకర్‌రెడ్డి, నిమ్మల వెంకన్న, శ్రీదేవిల ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, గంగాభవాని, నామా అరుణ, లింగానాయక్, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, జానకిరాములు, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న రామ్మూర్తి యాదవ్‌కు కండువా కప్పుతున్న రమేష్‌రెడ్డి

పేదల కోసం పోరాడిన మహనీయుడు బీఎన్‌రెడ్డి



తుంగతుర్తి : కొత్తగూడెంలో బీఎన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



అర్వపల్లి : బీఎన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఈదురు వీరపాపయ్య, నాయకులు

తుంగతుర్తి : భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం కొత్తగూడెంలో బీఎన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాడు భూ స్వాములకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బీఎన్‌రెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి, బుర్ర శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, పుసులు సత్యం, వెంకట్‌రెడ్డి, వెంకన్న, నర్సింగరావు, నాగరాజు, ధర్మానాయక్, తాటి విజయమ్మ, కవిత, లక్ష్మయ్య, చంద్రయ్య, మల్లయ్య, లింగమ్మ పాల్గొన్నారు.

అర్వపల్లి : మాజీ ఎంపీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి 16వ వర్ధంతిని అర్వపల్లిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, బత్తుల వెంకన్న, దడిపల్లి వెంకట్, గుడిపల్లి సోమిరెడ్డి, పుప్పాల నర్సింహ, అంకిరెడ్డి లింగయ్య, రమేష్, చినలింగయ్య, అజీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి

నూతనకల్లు : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎలంల యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్, యానాల వెంకట్‌రెడ్డి, రామూర్తి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మతోన్మాద బీజేపీని ఓడిస్తేనే దేశంలో రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి అన్నారు. గురువారం నర్సింహులగూడెంలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లంల వెంకన్న, నర్సింగ్ అంజయ్య, నితిన్‌కుమార్, ముఖేష్, సత్తయ్య, అశోక్ పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

● మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

తుంగతుర్తి : అమలుకాని అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ గొట్టిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందించి అభివృద్ధి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, గుండగాని రాములు, తునికి సాయిలు, హరిబాబు, పూర్ణా నాయక్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

నూతనకల్లు : మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, గుగులోతు నర్సింగ్ నాయక్, గాజుల తిరుమల రావు, బత్తుల సాయిల్‌గౌడ్, లింగారెడ్డి, విద్యాసాగర్, జక్కి పరమేష్, గాడ్దుల లింగరాజు, గుగులోతు సురేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



తుంగతుర్తి : తూర్పుగూడెంలో ప్రచారంలో మాట్లాడుతున్న చెవిటి వెంకన్నయాదవ్

తుంగతుర్తి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌ని గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ కోరారు. గురువారం తూర్పుగూడెం, గానుగుబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దొంగరి గోవర్దన్, గుడ్ల వెంకన్న, మహేందర్, శ్రీనివాస్, రామచంద్రు, సుధాకర్, నల్లు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్లు : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్‌రెడ్డి, మందుల సూర్యకిరణ్ కోరారు. గురువారం పెద్ద నెమిలలో నిర్వహించని ప్రచారం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాస జనతారెడ్డి, రేసు రాములు, యాదగిరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, నాయకులు వేములకొండ ఉప్పలయ్య, రత్నం లక్ష్మాజి, చినతిరుమలరావు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

కారసర్లపహాడ్ గ్రామంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చామలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు వద్దిగళ్ల బన్ని, లింగస్వామి, మనోజ్, శ్రీకాంత్, యుగేందర్, సురేష్, దుర్గయ్య, మహేష్, చిరంజీవి, సురేష్, శ్రీధర్, పవన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. గురువారం కుక్కడం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దెల భిక్షపతి, మాన్‌సింగ్, మద్దెల రాములు, మద్దెల వెంకన్న, మద్దెల నర్సయ్య, మల్లం సతీష్ పాల్గొన్నారు.

నాగారం : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం గురువారం నాగారం, వర్ధమానుకోట, ఈటూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, ఎంపీటీసీ చింతారెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, కడియం పరమేశ్వర్, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, ఎల్మకంటి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

10జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం



సూర్యాపేట టౌన్ : విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ వెంకటరావు



కీర్తిప్రియను సన్మానిస్తున్న కలెక్టర్ వెంకటరావు



నాగారం : సన్మానం పొందుతున్న విద్యార్థిని



తుంగతుర్తి టీఎస్ఆర్ఎస్ విద్యార్థి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించారు. 10జీపీఏ సాధించిన పి.సాధన, ఎండీ.జువేరియా, ఎండీ.ముక్తార్ అహ్మద్, వి.ప్రశాంత్‌లకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటరావు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : పదవ తరగతి ఫలితాల్లో పది జీపీఏ సాధించిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ఎ.కీర్తిప్రియను గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటరావు, డీఈఓ కె.అశోక్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగారం : 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన పసునూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు మల్లేపాక శృతి, గుండ్ల అభినయలను, వారి తల్లిదండ్రులను సూర్యాపేటలోని కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ ఎస్.వెంకటరావు శాలువాలతో సన్మానించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంఈఓ బాలునాయక్, ప్రిన్సిపాల్ కుంట రమేష్‌కుమార్, మనేపల్లి రమేష్, కావాలి కార్తీక్, భూతం యాకమల్లు, మనస మీనా, కరుణాకర్, రామన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి : పదవ తరగతి ఫలితాల్లో 10/10జీపీఏ సాధించిన తుంగతుర్తిలోని టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాల విద్యార్థులు అధావత్ సాయికుమార్, రమావత్ చంటిలను గురువారం సూర్యాపేటలో కలెక్టర్ వెంకటరావు శాలువాలతో సన్మానించి, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంఈఓ బోయిని లింగయ్య, ప్రిన్సిపల్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన మేకల మహేశ్వరి, చెన్నబోయిన పల్లవి ఇద్దరు టెన్త్ ఫలితాల్లో పది జీపీఏ సాధించడంతో ప్రతిభా పురస్కార అవార్డులను అందుకున్నారు. గురువారం వారిని ఎంఈఓ బి. బాలునాయక్, హెచ్‌ఎం చిగుర్ల నర్సయ్య అభినందించి సన్మానించారు. అలాగే అర్వపల్లికి చెందిన కుంకుడుపాల హిమబిందు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో చదివి పది జీపీఏ సాధించి ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడంతో ఆమెను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లింగాల రవి, ఉపాధ్యాయులు మధుకర్ పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత అందజేత

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన చింత భద్రయ్య గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీంతో సూర్యాపేటకు చెందిన న్యూలైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు, బియ్యం, నూనె, వంటసామగ్రితో పాటు, అతడి మందులకు కావాల్సిన కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాయకపు పరమేష్, వీరేష్, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దాతలు

బీఆర్ఎస్ హయాంలోనే అన్నిరంగాల్లో అభివృద్ధి

అర్వపల్లి : బీఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని గురువారం అర్వపల్లిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, కడారి నరేష్, మామిడాల రాజలింగం, పెద్దులు, వెంకన్న, యాగానందం, ప్రభు, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

చివ్వెంల : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మున్యానాయక్ తండా, పాండ్యానాయక్ తండా, రాజుతండా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మిర్యాల గోవింద రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలని గురువారం మండల కేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డాణం మధుసూదన్, కొలగాని వెంకన్న, బీఎస్ ముదిరాజ్, సతీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌కు ప్రజలు మద్దతుగా నిలిచి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. గురువారం ఈటూరులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యారాల రాంరెడ్డి, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, ఈదుల కిరణ్‌కుమార్, మహేందర్, తీగుళ్ల యాదగిరి, గొడిశాల యాదగిరి, కన్నెబోయిన శ్రీను, నాగరాజు, వంగూరి మహేష్ పాల్గొన్నారు.



చివ్వెంలలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు